యథేచ్ఛగా మట్టి తవ్వకాలు

- పట్టించుకోని అధికార యంత్రాంగం
- ఎర్రమట్టి, నల్లమట్టికి భారీ డిమాండ్
- రెచ్చిపోతున్న అక్రమార్కులు



టిప్పర్లలో నింపుతున్న ఎర్రమట్టి

కందుకూరు: ధనార్జనే ధ్యేయంగా నిబంధనలకు విరుద్ధంగా కొందరు వ్యాపారులు మట్టి తవ్వకాలు జరుపుతూ మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం సాగిస్తున్నారు. చెరువులు, కుంటలే కాదు, వ్యవసాయ పొలాలు, ప్రభుత్వ, అసైన్డ్‌భూముల్లో పెద్ద పెద్ద గుంతలు పెట్టి మట్టిని తరలిస్తున్నారు. మండల పరిధిలో గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న తంతు. అయినా సంబంధిత అధికారులు తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

తూతూమంత్రంగా..

మండలంలోని జబ్బార్‌గూడ, తిమ్మాపూర్, కొలన్‌గూడ, గుమ్మడవెల్లి, నేదునూరు, మాన్యగూడ, లేమూరు, ముచ్చర్ల, రాచులూరు, మాదాపూర్, బేగంపేట, చిప్పలపల్లి, ఆకులమైలారం, మురళీనగర్ తదితర గ్రామాల పరిధిలో ఎర్రమట్టి, నల్లమట్టి తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి. మైనింగ్ శాఖ నుంచి తూతూమంత్రంగా కొద్ది విస్తీర్ణంలో అనుమతులు తీసుకుని దానికి పది ఇంతలు తవ్వకాలు జరిపి లారీలు, టిప్పర్లలో హైదరాబాద్‌కు తరలిస్తూ రెండు చేతులా లాభాలు ఆర్జిస్తున్నారు. మరోపక్క ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే అసైన్డ్, ప్రభుత్వ భూముల్లో భారీగా తవ్వకాలు చేపడుతున్నారు. ఒక్కోలారీకి వేలల్లో డబ్బు వసూలు చేస్తున్నారు. రాత్రి సమయాల్లో రవాణా సాగిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరు ఎర్ర మట్టి తవ్వకాలు జరుపుతుండగా, మరికొందరు నల్ల మట్టి, మొరం తవ్వి విక్రయిస్తున్నారు. ఎర్ర మట్టికి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ డిమాండ్ ఉంది. ఒక్క టిప్పర్ ఎర్ర మట్టికి స్థానికంగానే రూ.5 నుంచి రూ.6 వేలు, హైదరాబాద్‌కు తరలిస్తే రూ.8 నుంచి రూ.12 వేల వరకు విక్రయిస్తున్నారు. నల్లమట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారు.

ఇష్టానుసారంగా..



మండలం పరిధిలో చాలా గ్రామాల్లో మట్టి తవ్వకాలను ఇష్టానుసారంగా చేపడుతున్నారు. ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో పెద్ద పెద్ద గుంతలు తవ్వి హైదరాబాద్‌కు టిప్పర్లు, లారీల్లో తరలిస్తున్నారు. మట్టి తవ్వకాలు ఓ మాఫియాలా మారింది. ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారే లేరు.

– మంద జ్యోతిపాండు, ఎంపీపీ, కందుకూరు

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

కందుకూరు: సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీఆర్‌ఎస్ పార్టీలోకి పెద్ద ఎత్తున్న చేరికలు కొనసాగుతున్నాయని మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నేదునూరు, మాన్యగూడల నుంచి స్థానిక సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ, కుమ్మరి సంఘం మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు ఎగిరిశెట్టి బాలయ్యతో పాటు పలువురు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయం సాధించేలా అందరూ కలిసికట్టుగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.దయానంద్, జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్‌ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ సురేష్, కుమ్మరి సంఘం మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో పార్టీలో చేరుతున్న బాలయ్య, తదితరులు

విద్యాభివృద్ధికి కృషి చేస్తా

బీఆర్‌ఎస్ నాయకుడు చైతన్యరెడ్డి



ఎల్‌ఈడీ టీవీ, నోట్‌బుక్స్ పంపిణీ చైతన్యరెడ్డి

మహేశ్వరం: ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తనవంతు సహకారం అందిస్తామని బీఆర్‌ఎస్ యువ నాయకుడు మద్ది చైతన్యరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలలో అతని జన్మదినం సందర్భంగా పాఠశాలకు ఎల్‌ఈడీ టీవీ, విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తనవంతు సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మద్ది కరుణాకర్‌రెడ్డి, తుమ్మలూరు సర్పంచ్ సురేఖారెడ్డి, ఉప సర్పంచ్ కటికల శ్రీహరి ముదిరాజ్, వార్డు సభ్యులు శ్రీధర్‌రెడ్డి, చంద్రయ్య, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఎండీ. మహబూబ్, సుభాష్ పలువురు పాల్గొన్నారు.

గొల్ల, కురుమ గ్రామ కమిటీ ఎన్నిక



సమావేశంలో పాల్గొన్న నాయకులు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల గ్రామ గొల్ల,కురుమ గ్రామ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గున్నాల తిరుమలేష్, ఉపాధ్యక్షుడి గా జల్లాల రామస్వామి, కర్రె మహేందర్, ప్రధా న కార్యదర్శి కాసుల సుధాకర్, బైకని సదానంద్, కోశాధికారిగా జల్లాల పాండు, కార్యనిర్వాహ ణ అధికారిగా కుడుముల తులసి, కార్యవర్గ స భ్యులుగా శివ, సాయికిరణ్, విజయ్‌కుమార్, చి న్న శ్రీశైలం, సురేష్, ఆంజనేయులు, మల్లేష్, సు రేష్, కిషోర్, శ్రీనివాస్, విశ్వకాంత్, దేవేంద ర్, ప్రశాంత్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



ట్రోఫిని అందుకుంటున్న విజేత జట్టు

మహేశ్వరం: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి రంగ నాయకుల కాలనీలో డీఆర్ ప్రో కబడ్డీ సీజన్–3 పోటీలు మంగళవారం ముగిశాయి. ఎనిమిది రోజు లుగా సాగిన ఈ పోటీల్లో ఏడు టీంలు పా ల్గొనగా...బెంగళూరు బుల్స్ జట్టు విజేతగా నిల్వగా, గుజరాత్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వాహకులు కృష్ణ, రా ము, షేక్, శివకుమార్, మల్లేష్, కృష్ణ, విజ య సాగర్ తదితరులు విజేతలకు ట్రోఫిని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలన్నారు.

హరీశ్‌రావుతో కోదండరెడ్డి భేటీ

యాచారం: ఆర్థిక, వైద్యా, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును మంగళవారం మాజీ ఎమ్మెల్యే ముదిరెడ్డి కోదండరెడ్డి కలిశారు. ఇటీవల మంత్రి రూ. 1.50 కోట్ల నిధులతో యాచారం సీహెచ్‌సీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసింది తెలిసిందే. రూ.1.50 కోట్ల నిధులు సరిపోవని, రూ. 5 కోట్లు నిధులు మంజూరు చేసి 50 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని వినతిపత్రం అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



డీఏఓకు వినతి పత్రం అందిస్తున్న టీడీపీ నేతలు

కందుకూరు: ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ టీడీపీ నియోజకవర్గం ఇన్‌చార్జి ఎడ్ల మల్లేష్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓ జ్యోతికి, కందుకూరు తహసీల్దార్ గోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైయిందన్నారు. ఇంటి నిర్మాణానికి రూ.5 నుంచి రూ.6 లక్షలు, నిరుద్యోగ భృతి, రైతులకు పూర్తిస్థాయిలో వడ్డీతో సహా రుణమాఫీ చేయాలని కోరారు. అలాగే, ధరణిలో లోపాలను సరిచేయాలని, అటవీ భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని, దళితులకు మూడెకరాల భూమి , మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ, గిరిజనులు, మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బాలరాజు, నరసింహ,, మహేశ్వరం అధ్యక్షుడు నరేష్‌నేత, బడంగ్‌పేట అధ్యక్షుడు కృష్ణయాదవ్, కొమరేష్, శ్రీనివాస్, వెంకటయ్య పాల్గొన్నారు.

పేలుడు బాధితులను అదుకుంటాం

ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



బాధితులతో మాట్లాడుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు

కడ్తాల్: మైసిగండి గ్రామంలో సోమవారం సాయంత్రం జిలెటిన్‌స్టిక్స్ పేలిన ఘటనలో, నష్టపోయిన బాధితులకు ప్రభుత్వ పరంగా సాయం అందించేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి భరోసా ఇచ్చారు. మైసిగండి గ్రామంలో డ్రైనేజీ పనుల కోసం ఉంచిన జిలెటిన్‌స్టిక్స్ ప్రమాదవశాత్తు పేలాలి ఓ బాలిక గాయపడింది. పలు గృహాల్లో ఫర్నిచర్, కారు పాక్షికంగా దెబ్బతింది. ఈ మేరకు మంగళవారం మైసిగండి గ్రామంలో ఎమ్మెల్సీ పర్యటించారు. దెబ్బతిన్న గృహాలను పరిశీలించి, నష్టం వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేలుడుకు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ చేయాలని సీఐకి సూచించినట్లు చెప్పారు. ఒక వేళ ఎవరైనా కావాలనే అక్కడ వాటిని వదిలి వెళ్లినట్లు విచారణలో తేలితే, వారిపై పోలీస్‌శాఖ చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, నాయకులు భాస్కర్‌రెడ్డి, జహంగీర్ అలీ, చందోజీ తదితరులు ఉన్నారు.

మున్సిపల్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

ఆమనగల్లు: మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులర్ చేయాలని మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అందించాలని వారు కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, కమిషనర్ శ్యాంసుందర్‌కు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు వినతి పత్రం అందజేశారు.

సీఎం కేసీఆర్.. దళిత ద్రోహి

దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బాష



అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

ఇబ్రహీంపట్నం: దళితులను మోసగిస్తున్న సీఎం కేసీఆర్‌కు బుద్ధి చెబుతామని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బాష హెచ్చరించారు. మంగళవారం ఇబ్రహీంపట్నంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రమేశ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భాష మాట్లాడుతూ.. కేసీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. ఆయనకు దళితుల ఓట్లు అడిగే హక్కే లేదన్నారు. ఓట్ల కోసం వచ్చే బీఆర్‌ఎస్ నేతలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే దళితులకు పెద్దపీట వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహరెడ్డి, నాయకులు ప్రతాప్, లచ్చిరెడ్డి, నోముల దయానంద్, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ యాదవ్, శ్రీశైలం, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఎస్వీ కృష్ణప్రసాద్



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నేతలు

హుడాకాంప్లెక్స్: ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎల్‌బీనగర్ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్వీ కృష్ణప్రసాద్ ఆరోపించారు. మంగళవారం సరూర్‌నగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో కందుకూరు ఆర్డీఓ సూరజ్‌కుమార్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ విఫలమైందని విమర్శించారు. లేని యెడల నియోజకవర్గం వ్యాప్తంగా నిరసనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకట్‌గాంధీ, తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మురళీధర్‌గౌడ్, టీఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్, ఐటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణవేణిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, విజయ్‌నేత, భిక్షపతి, గిరియాదవ్, గౌతమ్, మల్లేష్ ఉన్నారు.

కఠోర శ్రమతోనే పోలీసు ఉద్యోగం

ఫిజికల్ డైరెక్టర్ నందు



ఎస్‌ఐ హర్షను సత్కరిస్తున్న అకాడమీ సభ్యులు

హుడాకాంప్లెక్స్: పోలీసు ఉద్యోగాలు సాధించాలంటే చదువుతో పాటు శారీరక కఠోర శ్రమ ఎంతో ముఖ్యమని ఫిజికల్ డైరెక్టర్ నందు నాయక్ తెలిపారు. నందు ఆర్మీ అకాడమీలో శిక్షణ తీసుకున్న విద్యార్థి, హర్ష ఢిల్లీలో ఎస్‌ఐగా ఎంపిక కావడంతో మంగళవారం హర్షను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నందునాయక్ మాట్లాడుతూ.. ఢిల్లీలో ఉద్యోగం సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అకాడమీలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు శిక్షణ తీసుకుంటున్నారని సలహాలు, సూచనల కోసం హర్షను తీసుకురావడం జరిగిందన్నారు. వాళ్లకి ఒక ఆదర్శంగా ఉంటుందని వాళ్ల సమక్షంలోనే ఎస్‌ఐగా ఎంపికైన హర్షను నందు ఆర్మీ అకాడమీకి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కాకుండా కేంద్రంలో కూడా సత్తా చాటుతున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి అకాడమీ ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. శిక్షణ తీసుకున్న విద్యార్థులు నిజాయతీగా కష్టపడితే ఉద్యోగం సాధించడం ఏమీ కష్టం కాదని వాళ్లకు సూచనలు ఇచ్చారు.

మహిళలకు ఆర్టీసీ బంపర్ ఆఫర్

- రాఖీ పౌర్ణమి సందర్భంగా లక్కీడ్రా ద్వారా బహుమతులు
- మహేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ మోహన్‌రెడ్డి



మహేశ్వరం: రాఖీ పౌర్ణమి సందర్భంగా 30, 31 తేదీన ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులకు లక్కీడ్రా నిర్వహించనున్నా మని మంగళవారం డిపో మేనేజర్ మోహన్‌రెడ్డి పే ర్కొన్నారు. టికెట్ వెనుక వైపు వారి పేరు, అడ్రస్, ఫోన్ నంబర్ రాసి దిగే ప్రాంతంలో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్సుల్లో టికెట్టు వేయాలని మోహన్‌రెడ్డి సూచించారు. ఆయన మాట్లాడుతూ... మహేశ్వరం డిపో పరిధిలో ఉన్న తుక్కుగూడ బస్టాండ్‌లో లక్కీ డ్రా బాక్సును ఏర్పాటు చేశామన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ శుక్రవారం లక్కీడ్రా తీస్తామని తెలిపారు. మహిళా ప్రయాణికులందరూ లక్కీడ్రాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు ఎస్‌జీఎఫ్‌ఐ ఎంపిక పోటీలు

కడ్తాల్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం స్కూల్‌గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు ఎంఈవో సర్దార్‌నాయక్, నోడల్ అధికారి జంగయ్య, ఎస్‌జీఎఫ్‌ఐ జోనల్ కార్యదర్శి భీముడు మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అండర్–14, అండర్–17 విభాగంలో బాల, బాలికలకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, క్రికెట్ క్రీడలకు సంబంధించి ఎంపికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతి గేమ్స్‌కు ఒక్కో పాఠశాల నుంచి 5 గురు విద్యార్థులు మాత్రమే హాజరుకావాలని సూచించారు. ప్రభుత్వ జిల్లా పరిషత్, సోషల్ వేల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు బోనాఫైడ్ సర్టిఫికెట్‌లతో ఎంపిక పోటీలకు హాజరుకావాలని సూచించారు.

ఎల్‌బీనగర్‌ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



సాగర్‌రింగ్ రోడ్డులో ఫ్లై ఓవర్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హస్తినాపురం: ఎల్‌బీనగర్ నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రానికే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎల్‌బీనగర్ శాసన సభ్యుడు దేవిరెడ్డి సు. ధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన సాగర్‌రింగ్ రోడ్డులో నిర్మిస్తున్న స్కై ఫ్లైఓవర్ పనులను లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్కై ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేసేందుకు అధికారులు, కాంట్రాక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్‌బీనగర్ చౌరస్తాను ఇప్పటికే సిగ్నల్ ఫ్రీ చౌరస్తాగా తీర్చిదిద్దామని , ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం మూలంగానే ఇది సాధ్యమైందన్నారు. ఎస్‌ఆర్‌డీపీ పనుల్లో భాగంగా దాదాపు రూ. 658 కోట్ల వ్యయంతో పనులు చేపడుతున్నామని, ఎల్‌బీనగర్‌లో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ పనులు , ఎల్‌బీనగర్ జంక్షన్ వద్ద కుడి, ఎడమ ఫ్లై ఓవర్లు అండర్‌పాస్‌లు, నాగోల్ ఫ్లైఓవర్‌లు, కామినేని జంక్షన్ దగ్గర రెండు ఫ్లైఓవర్లు , అలేఖ్య టవర్స్ జంక్షన్ వద్ద రెండు ఫ్లై ఓవర్లు నిర్మించడం జరిగిందన్నారు. అలేఖ్య టవర్స్ వద్ద నూతన స్కై ఫ్లైఓవర్ నిర్మాణ పనులు అక్టోబర్ నెలాఖరులోగా పూర్తవుతాయని తెలిపారు. కరోనా సమయంలో ఎన్నో కఠిన నిర్ణయాలు తీసుకున్నందునే రోడ్డు విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయగలిగామన్నారు. పనుల్లో కొన్ని అడ్డంకులు ఎదురైనా ఎవరికి భయపడకుండా వారిని ఒప్పించి రోడ్డు వెడల్పు పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వ లేకపోతున్నాయని, తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను దేశంలో అమలు చేసేందుకు బీఆర్‌ఎస్ పనిచేస్తుందన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించి మరోసారి రాష్ట్రంలో కేసీఆర్ పాలన కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాకేశ్‌ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నూతన నియామకం



నియామక పత్రం అందజేస్తున్న సబితారెడ్డి

తుక్కుగూడ: మహేశ్వరం నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల సంఘం కమిటీ మెంబర్‌గా మున్సిపాలిటీ పరిధిలోని ఇమామ్‌గూడకు చెందిన బస్సు హరికృష్ణరెడ్డిని నియమిస్తూ మంగళవారం మంత్రి సబితారెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తనని మంత్రి గుర్తించి కమిటీ సభ్యుడిగా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, భవాని వెంకట్‌రెడ్డి, వెంకట్‌రాజీరెడ్డి, రామాచారి, శ్రీను పాల్గొన్నారు.

శ్రావణమాసం పూజలు



భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మవారు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో శ్రావణమాసం మంగళవారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో భక్తులు ఉదయం నుంచే ప్రత్యేక పూజలు చేసి మొక్కులు, కానుకలు చెల్లించుకున్నారు. బోనాలు తీసి నైవేద్యం సమర్పించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యానారాయణ వ్రతాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, పాలక మండలి సభ్యులు, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయానికి హుండీ బహూకరణ



హుండీని బహూకరిస్తున్న జైపాల్‌రెడ్డి దంపతులు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని జిన్నాయిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మంగళవారం రావిర్యాల గ్రామానికి చెందిన భక్తుడు బోధ జైపాల్‌రెడ్డి దంపతులు హుండీని బహూకరించారు. అనంతరం జైపాల్‌రెడ్డి దంపతులకు ఆలయ చైర్మన్ జి.శివశంకర్ సన్మానం చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్, యాదయ్య, శేఖర్, యాదయ్య, రవి, భక్తులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మాసబ్ చెరువు తూము



తూము నుంచి లీక్ అవుతున్న నీరు

తుర్కయంజాల్: మాసబ్ చెరువు తూముకు ప్రమాదం పొంచి ఉంది. మంగళవారం ఉదయం నుంచి నీరు పొంగి బయటకు ప్రవహిస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. నాలుగేళ్లుగా తూము నుంచి నీరు వృథా పోతున్నా ఇరిగేషన్ అధికారులు మరమ్మతులు చేపట్టలేదు. దీంతో చెరువుకు ఆనుకుని ఉన్న కాలనీలకు ముప్పు సమస్య తప్పడం లేదు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై సాక్షి ఇరిగేషన్ ఏఈ గంగమ్మ దృష్టికి తీసుకువెళ్లగా తూమును పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

అభివృద్ధికి నిధులు మంజూరు



కౌన్సిల్ సమావేశంలో చైర్ పర్సన్ అనురాధ, సభ్యులు

తుర్కయంజాల్: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం రాగన్నగూడలోని వార్డు కార్యాలయంలో చైర్ పర్సన్ అనురాధ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో మొత్తం 25 అంశాలను ప్రవేశపెట్టారు. ఒక్కోవార్డుకు రూ. 5 లక్షల చొప్పున నిధులు కేటాయించారు. అదేవిధంగా వినాయక చవితి నిమజ్జనానికి ఏర్పాట్లు, పారిశుద్ధ్య నిర్వహణపై చర్చించారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ హరిత, కమిషనర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.